బాజిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి

- బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు విద్యాసాగర్‌రావు

ఉపాధి హామీ కూలీలతో మాట్లాడుతున్న బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు విద్యాసాగర్‌రావు

ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 30 : రానున్న పార్లమెంటు ఎన్నికల్లో బాజిరెడ్డి గోవర్ధన్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. మంగళవారం మండలంలోని అమ్మక్కపేట, డబ్బా, ఎర్రాపూర్ గ్రామాల్లో పర్యటించి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు మోసపూరిత హామీలతో మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిందన్నారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పేద ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారన్నారు. అంతకు ముందు డబ్బా శివారులోని ఉపాధి కూలీలతో మాట్లాడి బాజిరెడ్డి గోవర్ధన్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఆయా కార్యక్రమాల్లో వైస్ ఎంపీపీ నోముల లక్ష్మారెడ్డి, కోఆప్షన్ సభ్యులు చిన్నారెడ్డి బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఎల్లాల దశరథ్‌రెడ్డి, నేమూరి సత్యనారాయణ, కాశీరెడ్డి శేఖర్‌రెడ్డి, పుప్పాల నర్సయ్య, కంఠం రమేశ్, భూమేశ్, అశోక్‌గౌడ్, నాయకులు పాల్గొన్నారు.

'రిజర్వేషన్ల రద్దుకు మోడీ కుట్ర'

కొడిమ్యాల, ఏప్రిల్ 30 : దేశంలో రిజర్వేషన్లను రద్దు చేయడానికి ప్రధాని నరేంద్ర మోదీ కుట్ర చేస్తున్నారని చొప్పదండి మాజీ ఎమ్మెల్యే రవిశంకర్ అన్నారు. మండల కేంద్రంలో ఎన్నికల ప్రచారం నిర్వహించిన అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణపై ప్రధాని మోదీ నాన్చుడు ధోరణి అవలంభిస్తునట్లు చెప్పారు. ఆరు గ్యారంటీలను అమలు చేసిన తర్వాతే ఎంపీ ఎన్నికల్లో ప్రజలను కాంగ్రెస్ నాయకులు ఓట్లు అడగాలన్నారు. కారు గుర్తుకు వినోద్‌కుమార్‌ను ఓటేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో చొప్పదండి నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జి పన్యాల తిరుపతిరెడ్డి, అమిత్‌రావు, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పులి వెంకటేశంగౌడ్, నాయకులు పునుగోటి కృష్ణారావు, వీర్ల వెంకటేశ్వర్‌రావు, గడ్డం లక్ష్మారెడ్డి, కొత్తూరి స్వామి,రామంచ లక్ష్మణ్, తదితరులున్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం. జీతం: 16k to 18k, ఏజెంట్ కమీషన్ 6k. Ph: 9640258899, 9640468899
NT-311845-All

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

వినోద్‌కుమార్ గెలువాలని అంజన్నకు ముడుపు

అంజన్న ఆలయంలో బీఆర్ఎస్ నాయకులు

మల్యాల, ఏప్రిల్ 30 : కరీంనగర్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి బోయినపల్లి వినోద్‌కుమార్ ఎంపీగా గెలువాలని బీఆర్ఎస్ శ్రేణులు జక్కుల నాగరాజు నేతృత్వంలో ప్రత్యేక పూజలు చేసి, స్వామి వారి సన్నిధానంలో ముడుపు కట్టారు.ఇక్కడ ఉపప్రధానార్చకులు చిరంజీవస్వామి, కొంగ నర్సయ్య, సాయి తదితరులున్నారు.

భవన పనులను పూర్తిచేయాలి

మెట్‌పల్లి రూరల్, ఏప్రిల్ 30: మెట్‌పల్లి మండలం పెద్దాపూర్ బాలుర గురుకుల పాఠశాలలో చేపడుతున్న భవన నిర్మాణ పనులను పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దివాకర అధికారులను ఆదేశించారు. మంగళవారం పెద్దాపూర్ గురుకుల పాఠశాలను సందర్శించారు. ఇక్కడ డీపీవో దేవరాజ్, ఎంపీవో మహేశ్వర్‌రెడ్డి, కార్యదర్శులు నారాయణలున్నారు.

అన్ని పదవులూ జీవన్‌రెడ్డికేనా?

- ఆరు గారెంటీల అమలు ఎక్కడికి వచ్చింది ..
- ఆదరించండి.. అభివృద్ధి చేస్తా
- నిజామాబాద్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ • జిల్లా కేంద్రం, జగిత్యాల రూరల్ మండలం,రాయికల్ మండలాల్లో ప్రచారం



జగిత్యాల : ప్రచారంలో మాట్లాడుతున్న బాజిరెడ్డి గోవర్ధన్

జగిత్యాల, ఏప్రిల్ 30 : ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, ఎంపీ పదవులు అన్ని జీవన్ రెడ్డికేనా, కాంగ్రెస్ పార్టీలో వేరే నాయకులు లేరా అని నిజామాబాద్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ ప్రశ్నించారు. జగిత్యాల రూరల్ మండలంలోని చల్‌గల్, జిల్లా కేంద్రంలోని మంచినీళ్ల బావి సమీపంలో కార్నర్ మీటింగ్‌లో జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, ఎమ్మెల్సీ ఎల్ రమణ, జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంతల, లోక బాపురెడ్డితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాజిరెడ్డి మాట్లాడుతూ, కాంగ్రెస్ ఎంపీ, బీజేపీ ఎంపీలు తోడుదొంగలని, నకిలీ సెక్యులర్ జీవన్‌రెడ్డి, నకిలీ మతవాది అరవింద్ అని విమర్శించారు. గత పదేళ్లలో అన్ని వర్గాల అభివృద్ధికి మాజీ సీఎం కేసీఆర్ కృషి చేశారన్నారు. తనను ఎంపీ ఎన్నికల్లో గెలిపిస్తే, నెలకు ఒక సారి జగిత్యాల, కోరుట్ల నియోజకవర్గాల్లో పర్యటిస్తానన్నారు. పార్లమెంట్‌లో తెలంగాణ వాణిని వినిపించాలంటే బాజిరెడ్డి గోవర్ధన్‌ను గెలిపించాలని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ తెలిపారు. కార్యక్రమంలో మాజీ మంత్రి రాజేశం గౌడ్, నాయకులు ఎల్ల గంగనర్సు, రాజ న్న, నలువాల తిరుపతి, ఆసీఫ్, చెట్లపల్లి మోహన్ రెడ్డి, పూదరి శ్రీనివాస్, నాడెం శంకర్, గంగాధర్ గౌడ్, దుమాల తిరుపతి, లక్ష్మణ్‌రావు, శేఖర్ రావు పాల్గొన్నారు. జగిత్యాల రూరల్ మండలంలోని తాటిపల్లిలో ఎల్లమ్మ పట్నాల ఉత్సవాల సందర్భంగా అమ్మవారిని బాజిరెడ్డి గోవర్ధన్, నేతలు దర్శించుకుని పూజలు చేశారు.

తెలంగాణ ద్రోహి రేవంత్ రెడ్డి

రాయికల్, ఏప్రిల్ 30 : తెలంగాణ ద్రోహి రేవంత్ రెడ్డి అని ఏ ఒక్క సభలో, ఇంటర్వ్యూలో జై తెలంగాణ అనడం లేదని, కాంగ్రెస్ పార్టీ దొంగ హామీలిచ్చి అధికారంలోకి వచ్చిందని నిజాజాబాద్ పార్లమెంట్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ అన్నారు. రాయికల్ మండలం అల్లీపూర్, భూపతిపూర్ ఎక్స్ రోడ్ వద్ద మంగళవారం జరిగిన కార్నర్ మీ టింగ్‌లో జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, జిల్లా పరిషత్ చైర్పర్సన్ దావ వసంత, ఎమ్మెల్సీ ఎల్ రమణ, మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ ఎన్నికల ఇన్‌చార్జి లోక బాపురెడ్డి, ఫైనాన్స్ కమిషన్ మాజీ చైర్మన్ రాజేశం గౌడ్‌తో కలిసి పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మా ట్లాడుతూ, అరవింద్ ఈ ప్రాంత సమస్యలపై ఈ ఐదేళ్లలో ఏనాడూ అసెంబ్లీలో పోరాడింది లేదన్నారు. కాంగ్రెస్ హామీలను ఇంతవరకు నెరవేర్చలేదన్నారు. అనంతరం జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ మాట్లాడుతూ, ప్రజా నాయకుడు బాజిరెడ్డి గోవర్ధన్‌ను గెలిపించాలన్నారు. ఎమ్మెల్సీ ఎల్ రమణ మాట్లాడుతూ, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే రెండు లక్షల రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చి రైతులను మోసం చేశారన్నారు. జడ్పీ చైర్పర్సన్ వసంత మాట్లాడుతూ, బీఆర్ఎస్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ సంధ్యారాణి, మండలాధ్యక్షుడు కోల శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ మోర హన్మాండ్లు, వైస్ ఎంపీపీ మహేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి తిరుపతి గౌడ్ పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ సంధ్యారాణి, మండలాధ్యక్షుడు కోల శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ మోర హన్మాండ్లు, వైస్ ఎంపీపీ మహేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి తిరుపతిగౌడ్ పాల్గొన్నారు.

బాజిరెడ్డికి మద్దతుగా నాయకుల ప్రచారం

సారంగాపూర్, ఏప్రిల్ 30 : ఎన్నికల్లో నిజామాబాద్ ఎంపీగా బాజిరెడ్డి గోవర్ధన్‌కు అవకాశమివ్వాలని మాజీ ఎంపీపీ రమణ, మండలాధ్యక్షుడు రమేశ్ ఓటర్లను కోరారు. మంగళవారం బీర్‌పూర్ మండలంలోని నర్సింహులపల్లిలో బాజిరెడ్డికి మద్దతుగా నాయకులతో కలిసి ప్రచారం నిర్వహించారు.

ఆగం కావద్దు.. ఆలోచించి ఓటేయాలి

- బీఆర్ఎస్ వేములవాడ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు

మేడిపల్లి : కట్లకుంటలో ఉపాధిహామీ కూలీలకు కరపత్రం అందజేస్తున్న బీఆర్ఎస్ వేములవాడ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు

మేడిపల్లి, ఏప్రిల్ 30 : ఎన్నికలు వస్తే ఆగం కావద్దని, ఆలోచించి కారు గుర్తుకు ఓటు వేయాలని బీఆర్ఎస్ వేములవాడ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు సూచించారు. మేడిపల్లి మండలం కట్లకుంట, తోంబర్‌రావుపేట, గూండ్లపల్లి, పోరుమల్ల గ్రామాల్లో మంగళవారం కరీంనగర్ ఎంపీ బీఆర్ఎస్ అభ్యర్థి బోయినపల్లి వినోద్‌కుమార్‌కు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ఇక్కడ మాజీ జడ్పీ చైర్పర్సన్ తుల ఉమ, జడ్పీ ఉపాధ్యక్షుడు హరిచరణ్‌రావు, ఎంపీపీ ఉమాదేవి, వైస్ఎంపీపీ శ్రీనివాస్, ఎంపీటీసీలు లావణ్య, రాజేశ్వర్‌రెడ్డి, వినోద, విజయసాగర్, సత్తిరెడ్డి, రమేశ్‌రెడ్డి, షేక్ హైమద్, సురేష్, ఆనంద్‌కుమార్, సంపత్‌కుమార్, నాయకులున్నారు.

ఆరు గ్యారెంటీల అమలులో విఫలం

కథలాపూర్, ఏప్రిల్ 30 : ఆరు గ్యారెంటీల అమలులో కాంగ్రెస్ విఫలమైందని బీఆర్ఎస్ వేములవాడ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు అన్నారు. మంగళవారం కథలాపూర్ మండల కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్‌కుమార్ గెలుపు కోసం కార్యకర్తలు కష్టపడి పనిచేయాలన్నారు. సమావేశంలో వైస్ ఎంపీపీ గండ్ర కిరణ్‌రావు, ఎంపీటీసీల ఫోరం మండలాధ్యక్షుడు బొడ్డు బాలు, సీనియర్ నాయకులున్నారు.

మేడిపల్లి, ఏప్రిల్ 30 : కరీంనగర్ ఎంపీగా బోయినపల్లి వినోద్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని భీమారం మండలం లింగంపేటలో మంగళవారం బీఆర్ఎస్ గ్రామాధ్యక్షుడు లోక జలపతిరెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం చేశారు. ఇంటింటికీ తిరుగుతూ కారు గుర్తుకు ఓటేయాలని కోరారు. ఇక్కడ నాయకులు ఆనందరెడ్డి, ఎల్లాల లక్ష్మారెడ్డి, లోక రవీందర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కొప్పుల ఈశ్వర్‌ను గెలిపించాలి

వెల్గలటూర్: కిషన్‌రావుపేటలో ఉపాధి హామీ కూలీలను ఓటేయాలని కోరుతున్న కొప్పుల ఈశ్వర్ సతీమణి స్నేహలత, బీఆర్ఎస్ నాయకులు

వెల్గటూర్, ఏప్రిల్ 30: పార్లమెంట్ ఎన్నికల్లో పెద్దపల్లి లోక్‌సభ అభ్యర్థిగా కొప్పుల ఈశ్వర్‌ను గెలిపించాలని కోరుతూ వెల్గటూర్ మండలం కిషన్‌రావుపేట, ఎండపల్లి మండలంలోని రాజారాంపల్లి గ్రామాల్లో ఆయన సతీమణి కొప్పుల స్నేహలత, బీఆర్ఎస్ నాయకులతో కలిసి ప్రచారం నిర్వహించారు. ఉపాధి కూలీలను ఓటు అభ్యర్థించారు. కార్యక్రమంలో ఎంపీపీ లక్ష్మీ లింగయ్య, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకటేశ్, దేవమ్మ, వెల్గటూర్, ఎండపల్లి బీఆర్ఎస్ అధ్యక్షులు రాంచందర్‌గౌడ్, సింహాచలం జగన్, ఎంపీటీసీ మల్లేశం, ప్రధాన కార్యదర్శి జూపక కుమార్, ఎస్సీ సెల్ అధ్యక్షులు సురేష్, సత్యం, భరత్, బీసీ సెల్ అధ్యక్షులు వెంకటేశ్, తదితరులు పాల్గొన్నారు.

ప్రాణంతీసిన చివరి పెగ్

- మహిపాల్‌రెడ్డి హత్య కేసు నిందితులు దొరికారు

మల్యాల, ఏప్రిల్ 30: ముగ్గురూ కలిసి దావత్ చేసుకున్నారు. పుల్లుగా మద్యం తాగారు. కానీ చివరి పెగ్ విషయంలో జరిగిన గొడవలో ఇద్దరూ కలిసి ఒకరి ప్రాణం తీశారు. గతనెల 23న మల్యాల మండలం రాజారాం శివారులో ముస్కు మహిపాల్‌రెడ్డి (36)హత్య కేసు జిల్లాలో కలకలం రేపగా, నిందితులను పోలీసులు మంగళవారం అరెస్ట్ చేశారు. ఈ మేరకు మల్యాల సర్కిల్ కార్యాలయంలో సీఐ నీలం రవి వివరాలు వెల్లడించారు. రామన్నపేట గ్రామానికి చెందిన ముస్కు మహిపాల్‌రెడ్డి, జగిత్యాలకు చెందిన రాపల్లి మహేందర్ స్నేహితులు. గత నెల 22న సాయంత్రం మద్యం తాగేందుకు జగిత్యాలలోని ఓ బార్‌కు వెళ్లారు. అక్కడే మరో టేబుల్‌పై గొల్లపల్లికి చెందిన సిద్ధిబియా మద్యం తాగుతుండగా, తెలిసిన వ్యక్తి కావడంతో మహేందర్ పలుకరించాడు. తర్వాత ముగ్గురూ కలిసి ఒకే టేబుల్‌పై మద్యం తాగారు. అయితే బార్‌లో తాగిన మద్యం సరిపోకపోవడంతో ముగ్గురు కలిసి దరూర్ శివారులోని వైన్స్ వద్ద మందు బాటిల్ కొనుగోలు చేశారు. రాజారాం శివారులోని ఎస్సారెస్పీ కాలువ సమీపంలో కూర్చొని అర్ధరాత్రిదాకా తాగారు. మందు తాగే క్రమంలో చివరికి ఒకే పెగ్ మిగలడంతో 'నాకంటే.. నాకు' అని మహిపాల్‌రెడ్డి, సిద్ధిబియా గొడవపడ్డారు. మహిపాల్‌రెడ్డి ఆగ్రహంతో బూతులు తిట్టగా, సిద్ధిబియా కోపోద్రిక్తుడయ్యాడు. మహేందర్‌తో కలిసి మహిపాల్‌పై తీవ్రంగా దాడి చేయడమే కాదు ఆనవాళ్లు లేకుండా ప్లాన్ వేశారు. అతనిపై చెద్దరి కప్పి, చెక్కలు ముక్కలు వేసి నిప్పుటించడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. తర్వాత ఇద్దరూ కలిసి ఆటోలో కరీంనగర్‌కు పారిపోయి, రెండు మూడు రోజుల పాటు అక్కడే ఉన్నారు. మహిపాల్‌రెడ్డి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు రంగంలోకి దిగారు. మంగళవారం జగిత్యాలకు వచ్చి బట్టలు తీసుకెళ్తున్న క్రమంలో కొండగట్టు వద్ద అరెస్ట్ చేశారు. ఇద్దరినీ విచారించగా, హత్య చేసినట్లు ఒప్పుకున్నారని, రిమాండ్‌కు తరలించినట్లు చెప్పారు. రాపల్లి మహేందర్‌పై ఇప్పటికే పలు కేసులు ఉన్నాయి. సీఐ వెంట మల్యాల ఎస్ఐ అబ్దుల్ రహీం, సిబ్బంది మధుసూదన్‌రెడ్డి, నర్సింగరావు ఉన్నారు.

గంజాయికి అలవాటై..

- పోలీస్ స్టేషన్ నుంచే చోరీ • నిందితుల అరెస్ట్

జగిత్యాల కలెక్టరేట్, ఏప్రిల్ 30 : సారంగాపూర్ పోలీస్ స్టేషన్ నుంచి గంజాయిని చోరీ చేసిన నిందితులు పట్టుబడ్డారు. వారి వద్ద నుంచి 41 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. జగిత్యాల డీఎస్పీ రఘుచందర్ మంగళవారం రాత్రి విలేకరుల సమావేశాన్ని నిర్వహించి వివరాలు వెల్లడించారు. డీఎస్పీ తెలిపిన వివరాల ప్రకారం.. సారంగాపూర్ మండలం రంగపేటకు చెందిన ఇద్దరు మైనర్లతోపాటు అల్లెపు యశ్వంత్, ధర్మారపు అశోక్, అన్నవేని గంగాధర్ స్నేహితులు. వీరు ఐదుగురూ గంజాయికి అలవాటు పడ్డారు. వీరిలో యశ్వంత్, అశోక్‌పై ఇప్పటికే ధర్మపురి ఎక్సైజ్ అధికారులు గంజాయి కేసు నమోదు చేసి జైలుకు పంపారు. వారు జగిత్యాల జైలులో ఉండగా, సారంగాపూర్ పోలీస్ స్టేషన్‌లో పట్టుబడిన 70కిలోల గంజాయి ఉన్నట్లు తెలుసుకున్నారు. జైలు నుంచి బయటకు వచ్చిన తర్వాత స్నేహితులైన ఇద్దరు మైనర్లు, గంగాధర్‌తో కలిసి 2024 మార్చి 30న రాత్రి సారంగాపూర్ పోలీస్‌స్టేషన్ వెనుక నుంచి గోడదూకి అంబులెన్స్‌లో ఉంచిన 60కిలోల గంజాయిని దొంగతనం చేశారు. ఈ గంజా యిని ఐదుగురు కొంత మేర తాగి, మరికొంత రంగపేటకే చెందిన బోదాసు రాకేశ్, మాలెపు రణధీర్, ఒక మైనర్‌కు కొంత గంజాయిని విక్రయించారు. అనంతరం బైకులపై వెళ్తుండగా, సారంగాపూర్ సమీపంలో పోలీసులు వాహనాలు తనిఖీ చేస్తుండగా పట్టుకున్నారు. వారి వద్ద గంజాయి లభించడంతో విచారించగా, సారంగాపూర్ పోలీస్ స్టేషన్ నుంచి చోరీ చేసినట్లు ఒప్పుకున్నారు. ఎనిమిది మంది నుంచి 41 కిలోల గంజాయి, నాలుగు బైక్‌లు, ఒక మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నామని, ఎనిమిది మందిని అరెస్ట్ చేశారు. ఇందులో ముగ్గురు మైనర్లు మినహా ఐదుగురి అరెస్ట్‌ను చూపించారు. సమావేశంలో జగిత్యాల రూరల్ సీఐ ఆరిఫ్ అలీఖాన్, సారంగాపూర్ ఎస్ఐ గౌతం పవార్, హెడ్ కానిస్టేబుల్ శ్రీను, కానిస్టేబుళ్లు రవి, నరేశ్, శ్యాం పాల్గొన్నారు.

కంట్రోల్ రూం, ఫిర్యాదుల విభాగాల పరిశీలన

జగిత్యాల/కోరుట్ల, ఏప్రిల్ 30 : జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ, ఎన్నికల కంట్రోల్ రూం, 1950 ఫిర్యాదుల విభాగాలను కలెక్టర్ షేక్ యాస్మిన్‌బాషాతో కలిసి నిజామాబాద్ పార్లమెంట్ నియోజక వర్గ సాధారణ పరిశీలకులు అలీస్‌వాజర్ మంగళవారం పరిశీలించారు. అలాగే కోరుట్ల, జగిత్యాల శాసనసభ నియోజకవర్గ పరిధిలోని పోలింగ్ కేంద్రాలు, రిసెప్షన్ అండ్ డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను ఆమె పరిశీలించారు. ఇక్కడ అదనపు కలెక్టర్ పీ రాంబాబు, ఆర్డీవో పీ మధుసూదన్, కలెక్టరేట్ పరిపాలనాధికారి హన్మంతరావు, జిల్లా పౌర సంబంధాల అధికారి భీమ్‌కుమార్, తదితరులు ఉన్నారు.

పది పరీక్షల్లో 95.76% ఉత్తీర్ణత

- రాష్ట్రస్థాయిలో 11వ స్థానంలో జగిత్యాల జిల్లా

మల్యాల: తాటిపల్లి గురుకుల పాఠశాల విద్యార్థులను అభినందిస్తున్న కలెక్టర్ యాస్మిన్ బాషా

జగిత్యాల టౌన్, ఏప్రిల్ 30 : పదో తరగతి వార్షిక పరీక్షల ఫలితాల్లో జగిత్యాల జిల్లా రాష్ట్రస్థాయిలో 11వ స్థానంలో నిలువగా, 96.76 శాతం ఉత్తీర్ణత సాధించింది. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో 463 విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 390 మంది ఉత్తీర్ణత సాధించారు. దీంతో 84.23 శాతం నమోదైంది. జడ్పీ పాఠశాలల్లో 4,213 మంది పరీక్షలకు హాజరు కాగా, 3,934 మంది ఉత్తీర్ణత సాధించారు. టీఎస్ఎంఎస్ పాఠశాలల్లో 1,177 మంది విద్యార్థులకు 1153 విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. కేజీబీవీ పాఠశాలల్లో 489 మంది విద్యార్థులకు 467 విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. టీఎస్‌డబ్ల్యూ ఆర్ఎస్ పాఠశాలల్లో 321 విద్యార్థులకు 314 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. టీఎస్ఆర్ఎస్ పాఠశాలల్లో 135 మంది విద్యార్థులకు 135 విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. టీఎంఆర్ఎస్ పాఠశాలల్లో 236 మందికి 230 విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. బీసీడబ్ల్యూ ఆర్ఎస్ పాఠశాలల్లో 385 మందికి 384 విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ప్రైవేటు పాఠశాలల్లో 3,961 మందికి 3,891విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. మొత్తంగా 11,380 విద్యార్థులకు 10,898 మంది ఉత్తీర్ణత సాధించి 95.76 శాతం నమోదు చేశారు.

మల్యాల, ఏప్రిల్ 30 : మండలంలోని 13 ప్రభుత్వ పాఠశాలల్లో పది పాఠశాలల విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత శాతం సాధించినట్లు మండల విద్యాశాఖాధికారి అయిత శ్రీనివాస్ తెలిపారు. తాటిపల్లి గురుకుల పాఠశాలకు ఆరుగురు విద్యార్థులు 10 జీపీఏ సాధించగా కలెక్టర్ యాస్మిన్‌భాషా, జిల్లా విద్యాశాఖాధికారి జగన్మోహన్‌రెడ్డి, పాఠశాల ప్రిన్సిపాల్ పత్తెం శ్రీనివాస్ విద్యార్థులను అభినందించారు.

సారంగాపూర్, ఏప్రిల్ 30 : చిన్న వయసులోనే తల్లిదండ్రులను కోల్పోయినా పట్టుదలతో చదివి 9,8 గ్రేడ్ సాధించి, మండల టాపర్‌గా నిలిచింది బీర్‌పూర్ జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థి గుండ నందిని. నందిని నానమ్మ భూమమ్మతో ఉంటూ పట్టుదలతో చదివింది. నందినిని పాఠశాల ఉపాధ్యాయులు, అభినందించారు.

అల్ఫోర్స్ విద్యార్థుల ఉత్తమ ప్రతిభ

హన్సిక, కట్టరితీష్, మార్త సమన్విత, పాలోజి చరణ్

జగిత్యాల, ఏప్రిల్ 30 : పదో తరగతి పరీక్ష ఫలితాల్లో జగిత్యాల అల్ఫోర్స్ పాఠశాల విద్యార్థులు బూరగల్ల హన్సిక, కట్ట హితేష్, మార్తా సమన్విత, ఫాలోజి చరణ్ 10 జీపీఏ సాధించారు. అలాగే ముగ్గురు విద్యార్థులు 9.8 జీపీఏ, నలుగురు విద్యార్థులు 9.7, 30 మంది 9 జీపీఏ సాధించారు. పాఠశాలలో వంద శాతం పాసయ్యారు. ఈ సందర్భంగా అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వీ నరేందర్ రెడ్డి విద్యార్థులను అభినందించారు. ఈ విజయానికి తోడ్పడిన ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సిద్ధార్థ విద్యాసంస్థల ప్రభంజనం

విద్యార్థులను అభినందిస్తున్న పాఠశాల యాజమాన్యం

జగిత్యాల, ఏప్రిల్ 30 : పదో తరగతి ఫలితాల్లో సిద్ధార్థ విద్యా సంస్థలు ప్రభంజనం సృష్టించాయి. 25 మంది విద్యార్థులు 10 జీపీఏ సాధించారు. జ్యోతి హైస్కూల్ నుంచి 13 విద్యార్థులు 10 జీపీఏ, మానస ఎక్స్‌లెన్స్ నుంచి 11 మంది 10 జీపీఏ, సూర్య గ్లోబల్ స్కూల్ నుంచి ఒకరు 10 జీపీఏ సాధించారు. 44 మంది విద్యార్థులు 9.8 జీపీఏ సాధించారు. జ్యోతి హైస్కూల్ ఐఐటీ అకాడమీ నుంచి 14 మంది 9.8 జీపీఏ, మానస ఎక్స్‌లెన్స్ నుంచి 24 విద్యార్థులు, సూర్య గ్లోబల్ స్కూల్ నుంచి ఆరుగురు 9.8 జీపీఏ సాధించారు. 9 జీపీఏ పైన 223 మంది సాధించారు. జ్యోతి హైస్కూల్ నుంచి 106, మానస ఎక్స్‌లెన్స్ నుంచి 93, సూర్య గ్లోబల్ స్కూల్ నుంచి 24 మంది విద్యార్థులు సాధించారు. సిద్ధార్థ విద్యా సంస్థల నుంచి వంద శాతం ఉత్తీర్ణత సాధించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 10 జీపీఏ, 9.8 జీపీఏ, సాధించిన విద్యార్థులను సిద్ధార్థ విద్యాసంస్థల యాజమాన్యం ఘనంగా సత్కరించింది. కార్యక్రమంలో జ్యోతి, మానస, సూర్య స్కూల్స్ డైరెక్టర్లు బోయినపల్లి శ్రీధర్ రావు, బియ్యాల హరిచరణ్‌రావు, రజితరావు, మౌనిక రావు, అజిత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

శ్రీ చైతన్య విద్యార్థుల సత్తా

విద్యార్థులను అభినందిస్తున్న పాఠశాల యాజమాన్యం

జగిత్యాల, ఏప్రిల్ 30 : జిల్లాలోని శ్రీ చైతన్య హైస్కూల్లో ఎస్సెస్సీ ఫలితాల్లో ఐదుగురు విద్యార్థులు 10 జీపీఏ సాధించారు. 11 మంది విద్యార్థులు 9.8 జీపీఏ, ఆపైన సాధించారు. 44 మంది 9 జీపీఏ సాధించారు. అలాగే నవసాహితి, రిషా ఫాతిమా, ఎం మనోజ్ఞ, షాదా బుద్దీన్, నుసాయిబాలు 10 జీపీఏ సాధించారు. కరెస్పాండెంట్ గంగారెడ్డి , డైరెక్టర్ గోవర్ధన్ రెడ్డి, ప్రిన్సిపల్ గంగాధర్, వైస్ ప్రిన్సిపల్ శ్రీదేవి, గైడ్ నరసయ్య విద్యార్థులను అభినందించారు.

ఫేస్ బుక్ మిత్రుల ఔదార్యం

- బోదకాల బాధితుడికి రూ.1.40లక్షల ఆర్థిక సాయం

ధర్మపురి, ఏప్రిల్30 : బోధకాల వ్యాధితో బాధపడుతూ మంచానికే పరిమితమై ఇబ్బంది పడుతున్న ధర్మపురి మండలం బుద్దేశ్‌పల్లికి చెందిన జాడి మనోహర్‌పై ఫేస్‌బుక్ మిత్రులు ఔదార్యం చూపారు. వైద్య ఖర